


మంగళవారం 26 మే 2026 పేజీలు : 10

# ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత



మంత్రి కొండా సురేఖ

పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భద్రమైన భవిష్యత్

మంత్రి దామోదర రాజనర్సింహ

# రైతులు అధైర్య పడొద్దు

రైతులు అధైర్య పడద్దని , ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని సాయి కృష్ణ రైస్ మిల్ ను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. నర్సాపూర్ లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఎం సి ఎస్ జగదీష్ ,డి ఎస్ ఓ నిత్యానంద్ తహాసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.



# రెండు సార్లు ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలి

సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ

జూన్ 2 న కొల్చారం ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో గ్రామాల్లో పర్యటన



**కొల్చారం( ప్రజాజ్యోతి) మే 25 :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం( ఏ ఐ ఏ డబ్ల్యూ ఏ )ఆధ్వర్యంలో సోమవారం మండలం లోని పోతంశెట్టిపల్లి , వెంకటాపూర్, కొంగోడుతో పాటు వివిధ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం పని ప్రదేశాలను సందర్శించి కూలీలతో సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు అమలు చేస్తున్న రెండు సార్లు ఫోటో క్యాప్చర్ విధానం వలన కూలీలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఫోటో రాకపోవడం వలన కొద్దీ మంది కూలీలు పౌడర్ డబ్బాలను వెంట తెచ్చుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.గ్రామాల్లో పని ప్రదేశాల్లో టెంట్, వాటర్, మెడికల్ కిట్ సౌకర్యం లేదన్నారు, పని చేసినప్పటికి వేతనాలు పెండింగ్లో ఉన్నాయని ఎండలో పని చేస్తున్న కూలీల చేతులకు బొబ్బలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి వారం కూలీలకు డబ్బులు రాకపోవడం వలన తీవ్ర ఇబ్బంది పడుతున్నారని రపేర్కొన్నారు . ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలని చట్టంలో ఉన్న ఎందుకు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు .ప్రభుత్వం అమలు చేస్తున్న కఠినమైన విధానాల వలన పనికి హాజరయ్యే కూలీల సంఖ్య రోజు రోజుకు తగ్గిపోతుంద ని అన్నారు.పని ప్రదేశాల ను అధికారులు సందర్శిం చడం లేదని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయించడంలో కీలకంగా ఉన్న మేట్లకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి పని కల్పించాలని డిమాండ్ చేశారు.గడ్డపార, గంపలు, పారలు ఉచితంగా పంపిణి చేయాలని డిమాండ్ చేశారు.దూర ప్రాంతం వెళ్లి పని చేస్తే రవాణా చార్జీలు చెల్లించాలని చట్టంలో ఉందన్నారు.పాత పద్ధతిలోనే నరేగా ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశాల్లో మౌళిక సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసిన, గ్రామాల్లో సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవా ల్సిన బాధ్యత కూలీలపై ఉందని అన్నారు. కేంద్రం కొత్తగా తీసుకువచ్చిన వి బి జి రామ్ జి ఉపాధి కూలీలను పనికి దూరం చేస్తుందని ఆరోపించారు . దీన్ని రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని హేచ్చరించారు.ఉపాధి హామీ పథకంలో వస్తున్న సమస్యలు పరిష్కారం చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, రెండు సార్లు ఫోటో క్యాప్చర్ విధానాన్ని రద్దు చేయాలని, పని ప్రదేశంలో టెంట్, వాటర్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణి చేయాల ని డిమాండ్ చేస్తూ జూన్ 2 వ తేదీన కొల్చారం ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసు,వివిధ గ్రామాల ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత





**-- మంత్రి కొండా సురేఖ**

**పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భద్రమైన భవిష్యత్**

**-- మంత్రి దామోదర రాజనర్సింహ**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** అడవుల నరికివేత, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసు కుంటున్నాయని, ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రూ. 1.44 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన జిల్లా అటవీశాఖ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టి జి ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా బొంతపల్లి సమీపంలో "అమృతవనం", "హరితవనం" పేర్లతో రెండు ఆధునిక ఎకో పార్కులను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. సంగారెడ్డి, పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పార్కుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. పర్యాటకుల స్పందన ఆధారంగా 'నైట్ స్టే' సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అడవుల సంరక్షణ కోసం అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, రిజర్వ్ ఫారెస్టుల చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అడవి జంతువులు గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే నారాయణఖేడ్, జహీరాబాద్‌తో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ప్రకృతి వనాల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. ప్రకృతి సంపదను సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాలకు భద్రమైన భవిష్యత్ అందించగలమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, ప్రకృతి వనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా బొంతపల్లి వద్ద ఏర్పాటు చేసిన అమృతవనం, హరితవనం వంటి ఎకో పార్కులు ప్రజలకు ప్రకృతి సౌందర్యాన్ని చేరువ చేయడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, జిల్లా అటవీశాఖ అధికారి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే భావి భారత నిర్మాతలు





**- నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 25:** నేటి విద్యార్థులే భావి భారత నిర్మాతలని నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి అన్నారు.

సోమవారం జడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్‌లో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు..భావి భారత నిర్మాతలైన విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయకుండా మానసిక, శారీరక వికాసానికి దోహదపడే క్రీడలు, చిత్రకళ, యోగా, సంగీతం, బ్యూటీషియన్ తదితర అంశాల్లో ఉచిత శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం విద్యార్థులు సెల్‌ఫోన్ వ్యామోహంలో పడి ఆటపాటలను మరచిపోతున్నారని, వారిలో సృజనాత్మకతను పెంపొందించేలా ఈ సమ్మర్ క్యాంప్ ఉపయోగపడిందని తెలిపారు. గత 15 రోజులుగా క్రమశిక్షణతో శిక్షణ పొందిన విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్ఎం మన్మథ కిషోర్, ఉపాధ్యాయులు యాదగిరి, రాజశేఖర్, అశోక్ గౌడ్, చంద్రశేఖర్ ఆచార్య, డాక్టర్ రాజయ్య, గురునాథ్, ధన్‌సింగ్, లీపు ఆర్టిస్టు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్థలదాత అమరేందర్ రెడ్డికి పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు సన్మానం.



**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:** సదాశివపేట మండలం లోని ఆత్మకూర్ మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి గ్రామంలోని ప్రభుత్వాసుపత్రికి ఎకరా భూమి స్థలాన్ని దానం చేసిన సందర్భంగా ఆత్మకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ నిఖిత బింభదర్ చారి, మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి లాంటివారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మౌనిక రెడ్డి,ఇందూరి గంగన్న మాజీ సర్పంచ్, కల్వపూరి ప్రభు, ఏంపల్లి లక్ష్మయ్య, బోరంచ మహేష్,బేవరి యాదయ్య,మెట్టు బసవరాజ్ ,సయ్యద్ ఇసుఫ్,ఇందూరి రమేష్, గంధ వీరన్న ,మెట్టు ప్రభు,గంగాధర్ స్వామి, కుమ్మరి బసంతి, కొండాపురం రమేష్, కోర్మనీ సురేష్,పల్లె జగదీశ్వర్, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లు చేసిన అధికారులను సస్పెండ్ చేయాలి

**- సబ్ కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు**




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 25:** నగల్గిద్ద మండలం ఔద త్పూర్ గ్రామంలోని అసైన్డ్ భూముల అక్రమ అమ్మకాలపై సంబంధిత రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతూ అబ్దుల్ రహీం సోమవారం నాడు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. గ్రామంలోని సర్వే నంబర్లు 12, 15లో ఉన్న ప్రభుత్వ సీలింగ్, అసైన్డ్ భూములను కొందరు దళారులతో కలిసి సబ్ రిజిస్ట్రార్, తహసీల్దార్ స్థాయి అధికారులు కుమ్మక్కై సెల్ డీడ్లు చేసి అక్రమంగా అమ్మకపు రిజిస్ట్రేషన్లు నిర్వహించారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అప్పటి తహసీల్దార్లు సహా అక్రమాలకు పాల్పడిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారం రోజుల్లో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం






**మహిళా గ్రామ సంఘ భవనాలకు వర్చువల్‌గా భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, మహి**

**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:-** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించనున్న 8 వేల మహిళా గ్రామ సంఘ భవనాలకు వర్చువల్ విధానంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. గ్రామీణ మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, ఉపాధి నైపుణ్య శిక్షణ పొందడానికి, వారు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించడానికి మహిళా గ్రామ సంఘ భవనాలు ఎంతో ఉపయోగ. పడతాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు ఇప్పటికే రూ.60,472 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలను అందించి మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం తోడ్పడుతుందని పేర్కొన్నారు. పెట్రోల్ బంకులు, ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే బస్సుల కొనుగోలు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో కూడా మహిళా సంఘాలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని గుర్తు చేశారు. ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ ద్వారా మహిళా సంఘ సభ్యులకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చామని తెలిపారు. అనంతరం పలు జిల్లాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు తమ విజయ గాధలను,అనుభవాలను పంచుకున్నారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,టిజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, డీఆర్‌డీఓ జ్యోతి, బీడబ్ల్యూఓ, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు వీక్షించారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం






**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న అదనపు ఎస్పీ..**

**ప్రజల సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎస్.హెచ్.ఓలకు సూచనలు..**

**: అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఐపీఎస్.** ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, సంబంధిత అంశాలపై స్థానిక ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోయిన పక్షంలో ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే మధ్యవర్తులను నమ్మకుండా తమ సమస్యలను నేరుగా పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును జిల్లా పోలీసు కార్యాలయం నుంచి నిరంతరం మానిటరింగ్ చేస్తూ సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## ప్రజావాణిలో 13 వినతులు



**నారాయణఖేడ్, మే 25:** నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సోమవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ప్రజల నుండి మొత్తం 13 దరఖాస్తులు స్వీకరించబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపీడీవోలు), తహసీల్దార్లు, ఇరిగేషన్, గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్), వ్యవసాయ, ఆరోగ్య ఢ వైద్య, విద్య, సివిల్ సప్లైస్, సోషల్ వెల్ఫేర్ తదితర శాఖల అధికారులు హాజరై ప్రజల వినతులను పరిశీలించారు. ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులపై సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆదేశించారుద.

## ధూమపానం మద్యపానం కుటుంబాలకు నాశనం చేసే యమపాశం. సదస్సును ప్రారంభించిన కోడి గంగారా సర్పంచ్ కల్హేర్



**కల్హేర్. 25.మే. ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండల కేంద్రమైన కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్ జేబా.ఆధ్వర్యంలో ధూమపానం మద్యపానం యొక్క నష్టాల గురించి అవగాహన సదస్సు ప్రజలకు చైతన్యవంతం చేయడానికి నిర్వహించడం జరిగింది ఇట్టి సదస్సు ప్రారంభానికి స్థానిక సర్పంచ్ కోడి గంగారాం.ఆధ్వర్యంలో సదస్సును ప్రారంభించారు కల్హేర్ సర్పంచ్ మాట్లాడుతూ నేటి యుగంలో యువత చాలా వరకు మద్యపానము ధూమపానము ఒక గొప్ప ఫ్యాషన్ గా భావించి తమ ఆరోగ్యాలను పాడు చేసుకోవడం అక్కడక్కడ కనిపిస్తుంది కావున ఇలాంటి సదస్సులు నిర్వహించడం వలన భావితరాలకు ధూమపానం మద్యపానం వలన కలిగే నష్టాలను గురించి తెలపడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్యాలను తమ కుటుంబాలను కాపాడుకోవాలంటే కచ్చితంగా మద్యపానం ధూమపానంతో దూరంగా ఉండాలి దాని వలన ఆరోగ్యం మరియు రకరకాల రోగాల బారిన పడతామని తెలిపారు. డాక్టర్ జేబా మాట్లాడుతూ నీటి కాలంలో మద్యపానం ధూమపానం సేవించిన యువకులలో చాలా వరకు ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు లివర్ చెడిపోవడం మతిమరుపు పక్షవాతం తదితర రకరకాల వ్యాధులకు గురి అవుతారని కావున ప్రతి ఒక్కరూ అలవాటున్న ధూమపానము మద్యపానాన్ని వెనివెంటని వదిలేసి తమ ఆరోగ్యాలను కుటుంబాలను కాపాడుకోవాలని ప్రత్యేకంగా యువతను ఉద్దేశించి ఆమె తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు స్థానిక నాయకులు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పనులను జోరుగా మండలంలో ముమ్మరంగా ఉపాధి పనులు. ఫీల్డ్ అసిస్టెంట్ జి. రఘు వీర్‌లి



**కల్హ్ ర్. 25.మే. ప్రజా జ్యోతి** కల్హేర్ మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామాల పరిధిలోని స్థానిక చెరువుల్లో పూడికతీత పనులను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా చెరువుల్లో మట్టిని తవ్వి, ట్రాక్టర్ల ద్వారా రైతుల పొలాలకు తరలిస్తున్నారు. ఈ సారవంతమైన మట్టిని చల్లడం వల్ల పొలాలకు మేలు జరుగుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి పనులు ఊపందుకోవడంతో కూలీలకు స్థానికంగానే పెద్ద ఎత్తున ఉపాధి లభిస్తోంది.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వర్థ్య విక్రమ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి.



**చింత సాయినాథ్**

**కొండాపూర్ ప్రజా జ్యోతి** మండలం గోటిలగుట్ట తండా నివాసి వర్థ్య కిషన్ నాయక్ కుమారుడు వర్థ్య విక్రమ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ విషాదకర ఘటన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే తనయుడు చింత సాయినాథ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కిషన్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో శివన్నగూడెం సర్పంచ్ వినోద్ రాథోడ్, ఉప సర్పంచ్ శంకర్, వార్డ్ మెంబర్ కుమార్, జైసింగ్, ప్రశాంత్, గోటిలగుట్ట తండా గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ హెడ్ కానిస్టేబుల్ పండరి సస్పెండ్.



**కొండాపూర్ ప్రజా జ్యోతి** కొండాపూర్ పోలీస్ స్టేషన్ లో బ్యారక్‌లోనే మద్యం సేవిస్తున్నారని ఆరోపణలు రుజువు కావడంతో అంతేకాకుండా నైట్ డ్యూటీ చేస్తున్న పండరి హెడ్ కానిస్టేబుల్ ఫోన్‌లో రికార్డు చేస్తుంగా లైట్లు ఆర్పేయ డంపై పలు అనుమానాలు వ్యక్తం కావడంతో సంబంధిత జిల్లా ఎస్పీ సోమవారం విచారణ చేసి సస్పెండ్ చేశారు.

# అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని, ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య

**మిస్సింగ్ కేసును ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్ట్,**

**జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు..వివరాలు వెల్లడించిన నారాయఖేడ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.**




**సంగారెడ్డి, కొండాపూర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పోలీసు స్టేషన్ నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.., నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్, గంగాపూర్ గ్రామానికి చెందిన శంబనోల్లా ముత్యం రెడ్డి (35), వృత్తి బోర్ మోటార్ మెకానిక్, ఈ నెల 16.05.2026 నుండి కనిపించకుండా పోయిన ఘటనలో తేది: 18.05.2026 నాడు మృతుని భార్య శంబనోల్లా కల్పన నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు క్రైమ్ నం. 127/2026 కింద మాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది. విచారణలో భాగంగా కల్పన ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో పోలీసుల దర్యాప్తులో కల్పనకు మానూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన గైని పండరితో అక్రమ సంబంధం ఉన్నట్లు సమాచారం లభించింది. దీంతో పోలీసులు గైని పండరిని అదుపులోకి తీసుకుని విచారించగా, కల్పన, గైని పండరి మరియు అతని అన్న గైని విట్టల్ కలిసి ముత్యం రెడ్డిని హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. గత కొంతకాలంగా కల్పన మరియు పండరి మధ్య సన్నిహిత సంబంధం కొనసాగుతోంది. ఈ విషయం మృతుడు ముత్యం రెడ్డికి తెలిసి భార్యను పలుమార్లు మందలించినప్పటికీ ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో తన అక్రమ సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని భావించిన కల్పన, తన ప్రియుడు పండరితో కలిసి హత్యకు పథకం రచించింది. తేదీ 16.05.2026 న ముత్యం రెడ్డి నారాయణఖేడ్‌కు వచ్చిన సమయంలో పండరి అతనిని తన పొలంలో బోర్ మోటార్ స్టార్టర్ రిపేర్ పని ఉందని నమ్మించి బైక్‌పై తీసుకెళ్లాడు. అక్కడ ముందుగానే సిద్ధంగా ఉన్న అతని అన్న గైని విట్టల్‌తో కలిసి తాడుతో మెడ బిగించి హత్య చేశారు. అనంతరం శవాన్ని ముందుగానే జేసీబీతో తవ్విన గుంతలో పడేసి మట్టితో పూడ్చిపెట్టినట్లు విచారణలో తేలింది. ముగ్గురు నిందుతులను అదుపులోకి తీసుకొని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నేరస్తులు వివరాలు గైని పండరి తండ్రి మారుతి, వయసు: 24 సం.లు, వృత్తి: మెకానిక్, నివాసం: ఎల్గోయి గ్రామం, మానూర్ మండలం.గైని విట్టల్ తండ్రి మారుతి, వయసు: 33 సం. లు, నివాసం: ఎల్గోయి గ్రామం, మానూర్ మండలం.శంబనోల్లా కల్పన భర్త ముత్యం రెడ్డి, వయసు: 30 సం.లు, నివాసం: గంగాపూర్ గ్రామం,

# అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడని భర్త హత్య

**-మిస్సింగ్ కేసును ఛేదించిన పోలీసులు**

**-ముగ్గురు నిందితుల అరెస్ట్**

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, మే 25:** అక్రమ సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడనే కారణంతో భార్య తన ప్రియుడు, అతని అన్నతో కలిసి భర్తను హత్య చేసిన ఘటన నారాయణఖేడ్ మండలం గంగాపూర్ గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మిస్సింగ్ కేసుగా నమోదైన ఈ ఘటనను పోలీసులు ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు నారాయణఖేడ్ సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రావుల శ్రీశైలంతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గంగాపూర్ గ్రామానికి చెందిన శంబనోల్లా ముత్యం రెడ్డి (35), బోర్ మోటార్ మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 16వ తేదీ నుంచి అతను కనిపించడం లేదని మృతుడి భార్య శంబనోల్లా కల్పన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో కల్పన ప్రవర్తన అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు లోతుగా విచారణ చేపట్టారు. ఈ క్రమంలో కల్పనకు మానూర్ మండలం ఎల్గోయి గ్రామానికి చెందిన గైని పండరితో అక్రమ సంబంధం ఉన్నట్లు గుర్తించారు. అనంతరం గైని పండరిని అదుపులోకి తీసుకుని విచారించగా, కల్పన, పండరి మరియు అతని అన్న గైని విట్టల్ కలిసి ముత్యం రెడ్డిని హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. గత కొంతకాలంగా కల్పన, పండరి మధ్య సన్నిహిత సంబంధం కొనసాగుతోందని, ఈ విషయం తెలుసుకున్న ముత్యం రెడ్డి పలుమార్లు భార్యను మందలించినప్పటికీ ఆమె ప్రవర్తనలో మార్పు రాలేదు. దీంతో తమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన కల్పన, ప్రియుడు పండరితో కలిసి హత్యకు పథకం రచించింది. ఈ నెల 18న ముత్యం రెడ్డిని బోర్ మోటార్ స్టార్టర్ రిపేర్ పని ఉందని నమ్మించి పండరి తన పొలానికి తీసుకెళ్లాడు. అక్కడ ముందుగానే ఉన్న గైని విట్టల్‌తో కలిసి తాడుతో మెడ బిగించి హత్య చేశారు. అనంతరం ముందుగా జేసీబీతో తవ్విన గుంతలో మృతదేహాన్ని పడేసి మట్టితో పూడ్చిపెట్టారు. ఈ కేసులో నిందితులు గైని పండరి (24), గైని విట్టల్ (33), శంబనోల్లా కల్పనలను అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



# ప్రజా పాలన లో బాగంగా వృద్ధ మహిళలకు సన్మానం



**కల్హేర్ ది.25.మే.ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన భాగంగా ఈరోజు గ్రామపంచాయతీ ఆవరణలో కలహేర్ సర్పంచ్ కోడి గంగారాం ఉప సర్పంచ్ పెరుమాళ్ళ మహేష్ ఆధ్వర్యంలో వృద్ధ మహిళలకు సన్మానం చేయడం జరిగింది అలాగే పొదుపులో అగ్రగామిగా నిలిచిన బ్యాంకు లింకేజీ మహిళలకు తక్కువ సమయంలో ఎక్కువ రుణాలు అందించిన బ్యాంకు సిబ్బంది మరియు ఐకెపి సిబ్బంది ప్రజా పాలనలో ముందడుగు వేయడం మంచి శుభ పరిణామం అలాగే మహిళా పొదుపు సంఘాలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి అగ్రగామిగా నిలవడం మంచి శుభ పరిణామం. మహిళల యొక్క ఆరోగ్యం వాటి యొక్క వారి యొక్క పరిశుభ్రత వయసు పైబడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై స్థానిక ఆయాన్యంలో ఆశ వర్కర్లు డాక్టర్ల ద్వారా వారికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం కూడా ప్రజా పాలన ద్వారా నిర్వహించడం జరిగింది . ఇలాంటి సౌకర్యాలను వృద్ధ మహిళలు మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రారంభం కానీ వి ఓ బిల్డింగ్ లు చేస్తున్న కార్యక్రమాలు గ్రామ సభలలో తెలియ గ్రామ పెద్దలను అందరికి పిలవండి. ఏ. ఎన్. ఎం.అంగన్వాడీ ఆశ లను సహాయ సహకారాలు వలన పొందండి వారి ఆరోగ్య సేవలను అందించడానికి సౌకర్యం కలుగుతుంది మంచిగా పని చేస్తున్న జనరల్ పిడబ్ల్యుడి లీడర్ స్నేహసంఘాల లీడర్స్ ను సర్పంచ్ చేత సన్మానం చేయించండి ప్రారంభం కానీ గ్రామ సంఘాలు శంకుస్థాపన జరగాలి. ప్రతి ఒక్క లబ్ధిదారులకు ప్రభుత్వ అందిస్తున్న అన్ని రకాల పథకాలను వివరంగా వివరిస్తూ ఎవరెవరికి ఏది అవసరం ఉందో అన్ని రకాల అవసరాలను తీర్చడానికి జనరల్ బాడీ సమావేశం నిర్వహించే ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరినట్లు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఉంది కావున ప్రత్యేక సహకారంతో వాటి లక్ష్యాన్ని పూర్తి చేయాలని కోరుచున్నారు ఇట్టి కార్యక్రమానికి ఐకెపి సిబ్బంది స్థానిక ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొని ప్రజా పాలన సభలను విజయవంతం చేయగలరని కోరుచున్నారు.

# రైతులు అధైర్య పడొద్దు





**పది రోజుల్లో కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తాం.**

**ప్రతి గింజను కొనుగోలు చేస్తాం 10 కేంద్రాల్లో కొనుగోలు పూర్తి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 25 :** రైతులు అధైర్య పడద్దని , ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని సాయి కృష్ణ రైస్ మిల్ ను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. నర్సాపూర్ లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఎం సి ఎస్ జగదీష్ ,డి ఎస్ ఓ నిత్యానంద్ తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడు తూ.. ధాన్యం కొనుగోళ్లను వచ్చే 10 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందిం చామని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని తెలి పారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా విభాగా లు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నా యని పేర్కొన్నారు. రైతులకు వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నా మని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపో కుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ, లోడింగ్--అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచ డంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు.ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు.. ఇతర రవాణా వాహనాల ను సమృద్ధిగా అందుబా టులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తు న్నామన్నారు. ఈ

## తప్పుడు బిల్లులతో నిధులు డ్రా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పిర్యాదు




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి మే 25:** గ్రామంలో పూర్తి స్థాయిలో వీధి దీపాలు ఏర్పాటు చేయకుండానే తప్పుడు బిల్లులతో నిధులు డ్రా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ పోతన్‌పల్లి(ఎం) గ్రామ ఉపసర్పంచ్ పెరుమాళ్ల పండరి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గ్రామంలోని 90 విద్యుత్ స్థంభాలకు కేవలం కొన్ని ఎల్ఈడీ బల్బులు మాత్రమే ఏర్పాటు చేసి, అన్ని స్థంభాలకు దీపాలు అమర్చినట్లు ఎంబీ రికార్డులు సిద్ధం చేసి సంతకాలు చేయాలని సర్పంచ్ ఒత్తిడి తెస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదును స్వీకరించిన సబ్ కలెక్టర్ ఎన్. ఉమాహారతి వెంటనే ఎంపీడీఓను పిలిచి విచారణ జరపాలని ఆదేశించారు.

## అకుల యేసయ్య పార్థివదేహానికి నివాళు లర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 25:** మెదక్ మండలం పాతూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అకుల. యేసయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు.ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి సోమవారం పాతూరు గ్రామానికి చేరుకుని అకుల యేసయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం యేసయ్య భార్యను, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్,మాజీ ఎంపీపీ కొత్తపల్లి. కిష్టయ్య, నాయకులు సుదర్శన్, మల్లేష్, ఏసుదాస్, శ్రీశైలం, నరేష్, సిద్దిరాములు, తిరుపతి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# గ్రామీణ విద్యార్థుల ప్రతిభను వికసింపజేసిన పీఎం శ్రీ సమ్మర్ క్యాంప్





**పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిన ప్రత్యేక సమ్మర్ శిబిరం**

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 25:** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి సృజనాత్మకతకు కొత్త దారులు చూపించిన వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమ్మర్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. మే 11న ప్రారంభమైన ఈ ప్రత్యేక శిబిరం మే 25న ఆనందోత్సాహాల మధ్య ముగియగా, విద్యార్థులు నేర్చుకున్న అనుభవాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ, విద్యార్థుల మానసిక, శారీరక మరియు సాంస్కృతిక అభివృద్ధి కోసం నిర్వహించిన ఈ సమ్మర్ క్యాంప్ వారికి జీవితాంతం ఉపయోగపడే అనేక విలువలను అందించిందన్నారు. ఆటలు, యోగా, కరాటే, సంగీతం, నృత్యం వంటి కార్యక్రమాల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. డాన్స్ మాస్టర్ చింటూ విద్యార్థులకు నృత్యంలో లయ, భావ వ్యక్తీకరణ, క్రమశిక్షణను నేర్పగా, కరాటే మాస్టర్ నైనిషా ఆత్మరక్షణతో పాటు ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. యోగ టీచర్ అనంత రెడ్డి యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణ, మానసిక ప్రశాంతత యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. మ్యూజిక్ టీచర్ చంద్ర గౌడ్ సంగీత స్వరాలతో విద్యార్థుల్లో కళాప్రేమను పెంపొందించారు.ఈ శిబిరం ద్వారా విద్యార్థులు కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడమే కాకుండా, సమయపాలన, జట్టు భావన, పరస్పర గౌరవం, క్రమశిక్షణ వంటి మంచి విలువలను అలవరుచుకున్నారు.గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం, శిక్షకులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల ప్రతిభను వికసింపజేసిన ఈ సమ్మర్ క్యాంప్ అందరికీ చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తో పాటు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విజయ్ మోహన్ రాజ్, ఖదీర్ పాషా పాల్గొన్నారు.

# జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**




**మెదక్ (ప్రజాజ్యోతి) మే 25 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా లో ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో సమావేశం నిర్వహించా రు . ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు.

పతాకావిష్కరణ, తెలంగాణ తల్లి చిత్రపటా నికి పూలమాలలు సమర్పణ, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజాప్రతిని ధుల సందేశాలు, తెలంగా ణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించేల కార్యక్రమాలను రూపొందిం చాలన్నారు. స్టేజీ,మైక్ , సౌండ్, త్రాగునీరు, విద్యుత్, పార్కింగ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ,రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఎదుగుతోందని పేర్కొన్నా రు.ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులను కోరారు. అన్ని శాఖల అధికారుల సమన్వ యంతో ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు.అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ. ట్రాఫిక్, రవాణా ,పార్కింగ్ బందోబస్తు కు పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ సిఈవో ఎల్లయ్య,డిఆర్ ఓ అంబాదాస్ రాజేశ్వర్ డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టి కృషి అవసరం

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 25 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా జిల్లా స్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సోమవా రం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం లో నిర్వహించా రు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ వినియోగించాల న్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ వినియోగం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నా యని పేర్కొన్నారు.జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్లను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్లపై హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు పాఠశాలలు, కళాశాలల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించా రు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడు తూ ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవా లని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈవో ఎల్లయ్య,ఆర్ ఽ బీ శాఖ అధికారి వేణు, జిల్లా వైద్య అధికారి శ్రీరామ్, డి ఎస్పీ లు ,జాతీయ రహదారి అధికారులు ,రవాణా శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మున్సిపల్ కమిషన్లు , పాల్గొన్నారు.

# మెట్రోకు రీ ఫైనాన్స్

**హైదరాబాద్ :** హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చేలా కీలక ఒప్పందం కుదిరింది. రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేయడానికి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎఖీఈఅ) ముందుకు వచ్చింది. ఈ మేరకు ఢిల్లీలో ఇరు సంస్థల ఉన్నతాధికారులు అధికారికంగా ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.ఐఆర్ఎఫ్సీ సీఎండీ మనోజ్కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు సమక్షంలో ఈ డీల్ ఖరారైంది. ఈ కొత్త ఒప్పందం ప్రకారం రాబోయే 20 ఏళ్ల కాలపరిమితితో, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ రుణాన్ని చెల్లించేలా వెసులుబాటు కల్పించారు. దీనివల్ల హైదరాబాద్ మెట్రోపై ఉన్న తక్షణ ఆర్థిక భారం తగ్గనుంది.ఈ సందర్భంగా సీఎస్ రామకృష్ణారావు కీలక విషయాన్ని వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టులో 100 శాతం యాజమాన్య వాటా పూర్తిగా ప్రభుత్వానికే బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.దేశ ఆర్థిక వృద్ధిలో హైదరాబాద్ నగరం కీలక ఇంజిన్లా మారుతోందని సీఎస్ పేర్కొన్నారు. మెట్రో రైలు కనెక్టివిటీని మరింత విస్తరించడం ద్వారా నగరంలో ట్రాఫిక్ రద్దీ చాలావరకు తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం




**మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి**

**నర్సాపూర్ మే 25 (ప్రజాజ్యోతి)** గర్భిణులు, కిశోర బాలికలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండటానికి నిత్యం పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని నర్సాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి పేర్కొన్నారు. '99 రోజుల కార్యాచరణ' ప్రణాళికలో భాగంగా సోమవారం పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మహిళా సంక్షేమ వారోత్సవాల కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'పౌష్టికాహార ప్రదర్శనను ఆమె నిశితంగా పరిశీలించి, అక్కడికి వచ్చిన మహిళలతో 'పోషణ్' ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. నిత్యం తీసుకునే ఆహారపు అలవాట్లపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలన్నారు. సరైన పోషక విలువలు ఉన్న ఆహారాన్ని భాగం చేసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం ఈ శిబిరంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాయికుమార్, కౌన్సిలర్లు సుధీర్, ఆఫ్రిన్, మెడికల్ ఆఫీసర్ సాయి దీప్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివకుమారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి...




**- రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**- వర్షాలు వచ్చే సూచనలు ఉండటంతో రైతన్నలు బిక్కుబిక్కుమంటున్నారు**

**మనోహరాబాద్, మే 25 (ప్రజా జ్యోతి)** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి వర్షాలు వచ్చే సూచనలు ఉండటంతో రైతన్నలు బిక్కుబిక్కుమంటున్నారు. రోడ్లపై వడ్లు ఆరబోసి రోజులు గడుస్తున్న లారీలు లేక రైతన్నలు రోడ్లపై పడిగాపులు కాస్తున్నామని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం చొరవ చూపి వెంటనే రైతన్నలను ఆదుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. అధికారులు వెంటనే ధాన్యం రోడ్లపై లేకుండా లారీలల్లో ఎక్కించి రైస్ మిల్లులకు తరలించాలి అని ఓపక్క ప్రభుత్వం సూచనలు చేస్తున్న లారీలల్లో వడ్ల గన్ని బస్తాలు నింపడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని వీలైనంత త్వరగా రైతులకు మేలు చేసి రోడ్డుపై ఆరబోసిన ధాన్యం తడవకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు చొరవ చూపాలని పలువురు రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ వైఫల్యం,

### "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్రలో ఎన్. రాంచందర్ రావు ఫైర్.

**హైద్రాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న తీవ్ర ఆలస్యం, కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేం దుకు భారతీయ జనతా పార్టీ చేపట్టిన "రైతు గోస - బీజేపీ భరోసా" యాత్ర నేడు పరిగిలో కొనసాగింది. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం పరిగి వ్యవసాయ కొనుగోలు కేంద్రాన్ని (కులకచర్ల కేంద్రం) స్వయంగా సందర్శించింది. అక్కడ ఉన్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి సమస్యలను, ఆవేదనను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని పరిస్థితులను పరిశీలించిన అనంతరం ఎన్. రాంచందర్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శిస్తూ, ఎక్కడెక్కడ రైతులు ఇబ్బందులు పడుతున్నారో, ఎక్కడైతే కొనుగోళ్లు సజావుగా జరగడం లేదో ఆయా సమస్యలను తెలుసుకుని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తున్నాం. రెండు నెలల క్రితమే మా బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బస్వ లక్ష్మీనర్సయ్య ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, వ్యవసాయ శాఖ మంత్రిని కలిశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, మౌలిక వసతులు కల్పించి, కొనుగోళ్లు సకాలంలో జరిపేలా చర్యలు తీసుకోవాలని కోరినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది.రాష్ట్రంలోని దాదాపు ప్రతి కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం కుప్పలు పేరుకుపోయాయి. రైతులు గత 10-15 రోజులుగా లారీలు ఎప్పుడు వస్తాయో, తమ ధాన్యాన్ని ఎప్పుడు కొనుగోలు చేస్తారోనని కళ్లల్లో ఒత్తులు వేసుకుని వేచిచూస్తున్నారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, గోనెసంచులు లేక, లారీలు రాక, తూకాలు సకాలంలో కాక రైతాంగం తీవ్ర అల్లాడిపోతోంది. మొదట బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భువనగిరి జిల్లాలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిస్థితులను తెలుసుకుని రైతులకు భరోసా కల్పించడం జరిగింది. అదే ఉద్దేశంతో ఇవాళ 'రైతు గోస - బీజేపీ భరోసా' యాత్రలో భాగంగా వికారాబాద్ జిల్లా పరిగి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు ఇతర సీనియర్ నాయకుల బృందమంతా సందర్శించాం.

## అక్కన్నపేటలో ఘనంగా శ్రీ మడేలేశ్వర స్వామి జాతర కళ్యాణోత్సవం..

పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి.



**మెదక్ (ప్రజాజ్యోతి) మే 25 :** మెదక్ జిల్లా రామా యంపేట మండలంలోని అక్కన్నపేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మడేలేశ్వర స్వామి జాతర కళ్యాణోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామాల్లో సంప్రదాయాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. రజక సంఘం సభ్యులు నిర్వహించిన జాతర వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి. ఈ కార్యక్రమంలో మెదక్ జెడ్పి మాజీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, నాయకులు శ్రీకాంత్ సాగర్, మద్దూరి శ్రీనివాస్, పాపయ్యగారి నర్సింలు, దొమ్మాట శ్రావణ్ గౌడ్, ఏల్లగారి రాజు, వేల్మాల మహేష్, బోడ శ్రీకాంత్ బబ్లు, వగ్గు రఘుపతి సాగర్, ప్రశాంత్, రేవంత్, రజక సంఘం నాయకులు నాగరాజు, లింగం, సీతారాములు, నరసింహులు రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం నుండి శ్రీశైలం కు తరలిన ధార్మిక భక్తులు




**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 25 :** శ్రీశైలం భారతదేశంలోని అత్యంత పవిత్రమైన శైవ క్షేత్రా లలో ఒకటి. ఇక్కడ కొలువై ఉన్న శ్రీ మల్లికా ర్జున స్వామి 'ద్వా దశ జ్యోతిర్లింగాలలో ఒకటిగాను, శ్రీ భ్రమరాంబ అమ్మవారు 'అష్టాదశ శక్తి పీఠాలలో' ఒకటిగానూ పూజలందుకుంటున్నారు. శివపార్వతులు కొలువై ఉన్న ఈ దివ్యక్షేత్రం ఆధ్యాత్మిక అనుభూతికి ప్రసిద్ధి అని స్వామి శిష్యుడు సంఘమేశ్వర్ అన్నారు. 26 వ తేదీ మంగళవారం శ్రీశైలం క్షేత్రం నందు రంగంపేట ఆశ్రమ పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామివారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి శ్రీ రుద్ర, శ్రీ సూక్త పారాయణంలో పాల్గొనడానికి కొల్చారం నుండి భక్త బృందం డీలక్స్ బస్ లో సోమవారం బయలుదేరారు. అట్టి కార్యక్రమం లో పాల్గొనే భక్తులకు బస్సు ఏర్పాటు చేయగా సోమవారం మధ్యాహ్నం బయల్దేరారు , మంగళవారం కార్యక్రమంలో పాల్గొని మల్లిఖార్జునస్వామి దర్శనం చేసుకొని బుధవారం తిరిగి వచ్చే ప్రోగ్రామ్ నిర్ణయించికొని తరలి వెళ్లారు .మార్గమధ్యలో బెజగం సత్యనారాయణ సేట్ కలిసి స్నాక్స్, నీరు, పండ్లు పంపిణీ చేశారు. మదిరె ప్రభులింగం, జూలకంటి సంఘమేశ్వర్, ఆంజనేయులు, చౌరిగారి చిన్న రాములు, పాండు రంగా చారి, రాజిరెడ్డి, రాజయ్య, మురళిధర్ పంతులు, తదితరులు వెళ్లారు.

# శక్తికి ఏకాగ్రతకు ఫుట్బాల్,,,,,





**ఫుట్బాల్ అభివృద్ధికి ముందుకు రావాలి,,,,,**

రామాయంపేటలో ఘనంగా ఫుట్బాల్ డే సంబరాలు,,,,,

హైదరాబాద్ యువజ్యోతి మధ్య పోటీలు,,,,

అంతర్జాతీయ ఫుట్బాల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు అనగా 25-05-2026న రామయంపేట్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఫుట్బాల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించబడింది. రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదులు పోటీలను ప్రారంభించారు క్రీడాకారులను పరిచయం చేసుకొని దాసు వేసి పాటలు ప్రారంభించారు ఆరోగ్యంగా ఉండాలంటే ఆటలు ఆడాలని ఆయన ఉద్బోధించారు. ఈ టోర్నమెంట్లో మెదక్ అర్బన్ , నిజాంపేట మరియు శ్రీనివాస్ ఫుట్బాల్ అకాడమీ, హైదరాబాద్ జట్లు పాల్గొన్నాయి. ఫైనల్స్‌కు రామాయంపేట ఫుట్బాల్ క్లబ్ మరియు శ్రీనివాస్ ఫోటో అకాడమీ జట్లు చేరగా, యువ జ్యోతి ఫుట్బాల్ క్లబ్ 2-0 గోల్స్ తేడాతో విజయం సాధించి కప్పును కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మరియు పాఠశాల క్రీడా సమాఖ్య కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్. నాగరాజు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ఫుట్బాల్ అభివృద్ధికి సత్యనారాయణ ఎంతో కృషి చేస్తున్నారని ఎంతోమంది క్రీడాకారులను రాష్ట్ర మరియు జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఫుట్బాల్ క్రీడ అభివృద్ధి మీద ఉన్న ఆకాంక్షతో తన సొంత ఖర్చులతో క్రీడాకారులకు అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తూ శిక్షణ ఇస్తున్నారని అన్నారు. అలాగే ఈ సంవత్సరం ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలుర ఖ/17 విభాగంలో నల్లగొండలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో తృతీయ స్థానం సంపాదించిన విషయం విధితమే. ఆ పోటీలలో విశేష ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన అక్షయరతన్ యువజ్యోతి ఫుట్బాల్ క్లబ్ సభ్యుడు కావడం విశేషం. ప్రభుత్వం మరియు రామయంపేట పాలకవర్గం స్పందించి ప్రభుత్వం తరపున ఒక ఫుట్బాల్ కోచ్ ను నియమించినట్లయితే మండలం మరియు జిల్లాకు చెందిన అనేక మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశముందని విజ్ఞప్తి చేశారు.

## బొమ్మరం ఐకేపీ సెంటర్‌లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

వరి ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి..

అధికారులకు స్పష్టమైన సూచనలు



**వెల్దుర్తి-మాసాయిపేట్ (ప్రజాజ్యోతి) మే 25:** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం బొమ్మరం గ్రామంలోని ఐకేపీ వరి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మి రెడ్డి ఆకస్మికంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో భారీగా నిల్వ ఉన్న వరి ధాన్యం, వర్షాల కారణంగా కళ్లల్లోనే తడిసి మొలకెత్తుతున్న పరిస్థితిని చూసి ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, వెంటనే స్పందించిన ఆమె సంబంధిత అధికారులు సబ్ కలెక్టర్ మరియు ఎమ్మార్వో తో ఫోన్‌లో మాట్లాడారు.తగిన సూచనలు చేస్తూ, కేంద్రాల్లో ఉన్న వరి సంచులను అత్యవసరంగా రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు.రైతులు ఎన్నో కష్టాలు పడి పండించిన ధాన్యం ఇలా వర్షాలకు తడిసి నష్టపోవడం బాధాకరమని, ఒక్క గింజ కూడా వృథా కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## అచ్చంపేటలో చెరువు పూడికతీత



**నర్సాపూర్ మే 25 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో చెరువు పూడికతీత పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ తులసమ్మ భిక్షపతి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఏషియన్ పెయింట్స్ సంస్థ సి.ఎస్.ఆర్ నిధులతో, అంబుజా సిమెంట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ పనులను చేపట్టారు. చెరువులో పూడిక తీయడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి రైతులకు ఎంతో మేలు జరుగుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబుజా ఫౌండేషన్ కోఆర్డినేటర్ సుందర్, ఫీల్డ్ ఫాకల్టీ తుకారాం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కొల్చారం (ప్రజాజ్యోతి) మే 25 :** ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న మంగళి వెంకటేష్ కుటుంబానికి సోమవారం బిఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్,తుక్కాపూర్ ఉప సర్పంచ్ అరే రవీందర్ రావు 5 వేలు ఆర్థిక సహాయం అందించారు.మృతుని భార్య రేణుకను అధైర్య పడొద్దని ఓదార్చారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాజగౌడ్, ఉప సర్పంచ్ కోరం పల్లి రాణి గోపి,రాజేందర్ గౌడ్, వార్డు సభ్యులు శేకులు, వనమాల రాణి శ్రీధర్, గంధం కృష్ణ తదితరులు ఉన్నారు.

# జనగణలో పాల్గొంటున్న సిబ్బందే బాధ్యత వహించాలని అని అనడం సరికాదు

**జనగణలో పాల్గొంటున్న సిబ్బందిని బాధ్యులను చేయవద్దు**

**(పి ఆర్ టి యు టి ఎస్)హవేలీ ఘనపూర్ మండల శాఖ**




**హవేలి ఘనపూర్ (ప్రజా జ్యోతి) మే 25** ఈనెల 11వ తేదీన దేశవ్యాప్తంగా. ప్రారంభమైన జనగణన 2027 మొదటి దశ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సెన్సెస్ అధికారులు. జనగణలో లో కొత్త విధివిధానాల రూపొందించడంలో జనగణన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు చాలా ఇబ్బందిగా మారిందని మరియు మొదటి దశ జనగణన ముగింపు దశలో ఉన్న సందర్భముగా కొత్త విధి విధానాలు పొందుపరచడంలో జనగణనకు చాలా ఆటంకాలు ఎదురవుతున్నాయని , ముఖ్యంగా మొదటి దశలో కొనసాగుతున్న జనగణన ఏ చిన్న తప్పు అయినా జనగణలో పాల్గొన్న సిబ్బందిదే బాధ్యత వహించాలని సెన్సెస్ అధికారులు చెప్పడం ఎంతవరకు సమంజసం అని ,.విధి విధానాలు జనగణన ప్రారంభ దశలో సిబ్బందికి తెలియజేస్తే బాగుండేదని చివరి దశలో ఇలాంటి కొత్త విధానాల వల్ల. చివరికి ఏ చిన్న తప్పు జరిగినా సిబ్బంది బాధ్యత వహించాలని చెప్పడం సరికాదని , ఈ విషయాన్ని గౌరవ రాష్ట్ర సెన్సెస్ అధికారులకు గౌరవ జిల్లా కలెక్టర్ మెదక్ ద్వారా తెలియచేయాలని. (పి ఆర్ టి యు టి ఎస్ )ఘనపూర్ శాఖ పక్షాన.స్థానిక హవేలీ ఘనపూర్ మండల సెన్సస్ ఛార్జ్ ఆఫీసర్ సింధూరేఖా మేడం గారికి సోమవారం వినతి పత్రం సమర్పించడం జరిగింది.హవేలీ ఘనపూర్ మండల చార్జ్ ఆఫీసర్ గారికి వినతి పత్రం సమర్పించిన వారిలో (పి ఆర్ టి యు టి ఎస్ )హవేలీ ఘనపూర్ మండల శాఖ అధ్యక్షులు ఆర్.సుభాష్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు